www.prajapathrika.in
ప్రజా పత్రిక
తెలుగు దినపత్రిక



## రైతు భరోసా డబ్బులు గత రబీ సీజన్ లో పూర్తి గా రైతులకు ఇవ్వలేదు వారి పరిస్థితి ఏమిటి..?

### శిలమంతుల రవింద్రాచారి బి.జే.పి జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్



ములుగు జిల్లా ప్రతినిధి,15 జూన్ (ప్రజా పత్రిక): రైతు భరోసా డబ్బులు గత రబీ సీజన్ లో పూర్తి గా రైతులకు ఇవ్వలేదు వారి పరిస్థితి ఏమిటి? అని శిలమంతుల రవింద్రాచారి బి.జే.పి జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా నిధులను 10 వేల నుండి 12 వేలు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి జి ఓ టి ఆర్ నెంబర్ 18 లో బాహాటంగా చెప్పి రైతులకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ మొండిచేయి చూపించింది గత రబీ సీజన్ లో ఎకరాకు 12 వేల చొప్పున రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఇప్పటి వరకు 4 ఎకరాల రైతులకు కొంత మందికి మాత్రమే ఇచ్చి అందరికి ఇవ్వలేదు రైతు భరోసా రాని రైతులు ఎదురు చూపులు చూస్తూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న ములుగు జిల్లా రైతులకు ఎందుకు వేయలేదు.వారి పరిస్థితి ఏమిటి మార్పు రావాలి! కాంగ్రెస్ రావాలి!! అని ఇదేనా మార్పు?ప్రగల్భాలు పలికి 6 గ్యారెంటీలు అని అర చేతులో వైకుంఠం చూపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతలను మోసం చేసి ఇప్పుడు వారికి మొండి చేయి చూపించిన కాంగ్రెస్ పార్టీ, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడు బాగుపడదని, స్థానిక ఎన్నికల లబ్ధి పొందేందుకు ఖరీఫ్ రైతు భరోసా నిధులు ఇచ్చేందుకు తయారవుచున్నందున రైతు భరోసా ఇవ్వని రైతులకు ఏమి సమాధానం చెబుతారు. 7ఇప్పటికైనా గతంలో ఇచ్చిన విధంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు వెంటనే చెల్లించాలని లేని ఎడల భారతీయ జనతాపార్టీ ములుగు జిల్లా రైతుల పక్షాన ఆందోలన కార్యక్రమం చేపడుతాం అని అన్నారు

## తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం,15 జూన్ (ప్రజా పత్రిక): రామగుండం మున్సిపల్ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ నాయకులు సింగరేణి ప్రాంత బిడ్డ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు తొలిసారి రామగుండంకు విచ్చేసిన సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి, ఆయనకు స్వాగతం తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల వృద్ధుల సంక్షేమ ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ మంత్రిగా మా రామగుండం నియోజకవర్గం కి రావడం సంతోషకరంగా భావిస్తున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో రామగుండం నియోజకవర్గం ప్రత్యేక స్థానం దక్కించుకోవాలని స్థానిక నాయకుల నిబంధన ప్రజల సహకారం ద్వారా మన ప్రాంతం అభివృద్ధి సాధ్యమవుతుంది అని అన్నారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి మరియు అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని మౌలిక వసతులు మెరుగుదల యువతకు ఉపాధి అవకాశాలు విద్యా ఆరోగ్యారంగంలో సరైన ప్రాణాలిక అమలుతో మేము ముందుకు పోతాము ముఖ్యమంత్రిగా దర్శనంలో అన్ని వర్గాల అభివృద్ధి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు అంతర్గాం మండలం మరియు పాలకుర్తి మండలం సీనియర్ మరియు వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అబ్బుగూడెంలో వికాసిత్ భారత్ సంకల్ప సభ

అన్నపురెడ్డిపల్లి,15 జూన్ (ప్రజా పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో అబ్బుగూడెం గ్రామంలో వికాసిత్ భారత సంకల్ప యాత్రను ప్రారంభించి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ముఖ్య నేతలు అబ్బుగూడెంలో సంకల్ప సభను నిర్వహించారు ఈ సభలో ముఖ్య నేతలు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు రాబోయే రోజుల్లో జరిగే స్థానిక ఎన్నికల నేతృత్వంలో మండలంలో బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడి అత్యధిక స్థానాలు గెలిపించాలని పార్టీని బలోపేతం చేయాలని కోరారు ఈ సభ మండల బిజెపి అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించినప్పటికీ ప్రత్యేకంగా అధ్యక్షులు అధిక మొత్తంలో హాజరవడంతో సభ కన్నుల విందుగా కనబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భోగి కృష్ణ విచ్చేసి సభను మరింత బలోపేతం చేశారు భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు,జతంగి కృష్ణ, పుల్లూరు వెంకటేశ్వరరావు,ఈ సభలో కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## పాలకుర్తి మండల కేంద్రంలోని కొత్త తహశీల్దార్ కార్యాలయం కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్



రామగుండం,15 జూన్ (ప్రజా పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రజల కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో. దాదాపు రూ.1 కోటి వ్యయంతో నిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హాజరై భూమిపూజ చేశారు. వారితో పాటు వారి సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు ఈ కార్యాలయం 7 విభాగాల గదులు, ఆధునిక సదుపాయాలు, ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందించేందుకు అవసరమైన మౌలిక సౌకర్యాలతో నిర్మించనున్నారు. దీని నిర్మాణం పూర్తయ్యే తరువాత మండల స్థాయిలో ప్రజలకు తమ భూమి, రెవెన్యూ, పాస్బుక్, రెగ్యులర్ నమోదు, రిజిస్ట్రేషన్ వంటి ప్రభుత్వ సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా లభించే అవకాశం కలుగుతుందని అన్నారు "పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం. ప్రతి మండల కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే నా కృషి. ఈ తహశీల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు తక్షణ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రజాసేవకు, పారదర్శక పాలనకు మార్గదర్శకమవుతుంది"అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రెవెన్యూ శాఖ అధికారులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజల కోసం కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

## ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ తో పోరాడి విజయం సాధించి స్వగ్రామానికి తిరిగి వచ్చిన జవాన్లకు ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు

నెక్కొండ,15 జూన్ (ప్రజా పత్రిక): వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని టేకులకుంట తండా గ్రామపంచాయతీకి చెందిన మాలోతు శ్రీనివాస్ నాయక్, ఇండియన్ ఆర్మీ భారతదేశపు జవాన్ లు భారతదేశ గౌరవించేలా ఆపరేషన్ సింధూరలో పాల్గొని విజయవంతంగా తమ స్వగ్రామానికి టీకే తండాకు తిరిగి వచ్చారు వారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేసి ఊరులోకి అతిధి మర్యాదలతో తీసుకొచ్చారు. గ్రామస్తులు ఎంతో సంతోషించి మా తండావాసులు ఇద్దరు భారత దేశం కోసం తమ ప్రాణాలను లెక్క చేయకుండా పాకిస్తాన్ పై యుద్ధం చేసి విజయంతో తిరిగి వచ్చిన జవాన్లకు ఇదే మా వందనాలు అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జాటోత్ అనిల్ నాయక్ ,బానోతు బాలు,మాలోతు సుందర్ లాల్ , మాలోతు జాముల మాలత్ జోగ్య నాయక్ , తేజావత్ బిఖ్య,తేజావత్ విజయ్ కుమార్ ,భానొతు రాజు తదితరులు పాల్గొన్నారు.



## నెక్కొండ మండలం పరిధిలోని టికే తండ గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బానోతు బాలు నాయక్ ఏకగ్రీవంగా



నెక్కొండ,15 జూన్ (ప్రజా పత్రిక): కాంగ్రెస్ పార్టీ పీ సి సి సభ్యులు రంజిత్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ఆదేశాల మేరకు టేకులకుంట తండా గ్రామపంచాయతీ నూతన అధ్యక్షులు గా బానోతు బాలు నాయక్ ని ఎన్నుకున్నారు. ఈ నియామకం పై ఎవరికైన అభ్యంతరం ఉంటే గ్రామ పంచాయతీ పెద్దలు , గౌరవనీయులు , గ్రూప్ సభ్యులు తమ అభిప్రాయాన్ని తెలియపరిస్తే మంచిది. అలాగే ఇట్టి నియామకం పై వచ్చే ఆదివారం రోజు మన స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని కలిసి నియామక పత్రం తీసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ తన నియామకం కు సహకరించిన గ్రామ పెద్దలకు , తన మద్దతుదారులకు , యువకులకు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి




వరంగల్,15 జూన్ (ప్రజా పత్రిక): ఈనెల జూన్ 29,30, 2025 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ హనుమకొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరించారు.2010 అక్టోబర్ 9న ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఏర్పడి గడిచిన 15 సవత్సరాలుగా ఆదివాసీలు, దళితులు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, మైనారిటీలు, విధ్యార్థులు, రైతులు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రధాన ఎజెండగా ఏర్పరుచుకొని వాటి మౌలిక పరిస్కారం కోసం పంచేస్తున్నది. ఈ గడిచిన కాలం అంతటా ఎక్కడ రాజి పడకుండా టిపిఎఫ్ వ్యస్థాపకులు అమరులు ప్రజా యుద్ధ నౌక గద్దర్, ఆకుల భూమయ్య, పులి మామిడి మద్దిలేటి లాంటి ఆదర్శ నాయకులు నెలకొల్పిన విలువల పైన వారి ఆశయాలను కొంసాగించటం కోసం నిర్వీరామ కృషి చేస్తున్నది. పాలక పార్టీలు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజల మౌలిక సమస్యలు పరిస్కారం చేస్తామని అధికారంలోకి వస్తున్నారు. ఒక్కసారి అధికారం చేతుల్లోకి వచ్చినాక వారి దోపిడీ స్వభావం బహిర్గతమౌతున్నది.ఈ రెండు నాల్కల ధోరణి పేద వర్గాల ప్రజలు ఆర్థం చేసుకొని సమస్యల పరిస్కారం కోసం పాలకులను ప్రశ్నిస్తే ప్రజలను సంఘ విద్రోహ శక్తులుగా, చిత్రీకరించి ఈ పోరాటలకు మద్దతుగా వున్నా టిపిఎఫ్ లాంటి సంఘాలను చట్టవ్యతిరేక సంస్థలుగా ప్రకటించి నిర్భందాన్ని కొనసాగిస్తున్నారు. రాజ్యాంగం పరిధిలో పరిస్కారం కావాల్సిన ప్రజల మౌలిక సమస్యలు ఎందుకు ఇంత కాలంగా పరిశ్కారానికి నోచుకోలేదో పాలకులు ఆలోచించుకోవాలి. సమాజంలో దోపిడీ, అణిచివేత వున్నంతవరకు ప్రజా ఉద్యమాలు, ఉద్యమకారులు ఉంటారని పాలకులు గుర్తించుకోవాలి.టిపిఎఫ్ లాంటి సంస్థలు నిరంతరం ప్రజల వైపు నిలబడి నిత్యం ప్రజలతో వుంటాయని, ఇలాంటి సంఘాలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కార్మికులు, విద్యార్థులు అందరిచాలని పిలిపునిచ్చారు. ఈ నెల 29,30 తేదీలలో వరంగల్ పట్టణంలో జరుపు కోబోయే రాష్ట్ర 4వ మహా సభలను వియవంతం చేయుటకు అన్ని వర్గాల ప్రజలు హార్దిక, ఆర్థిక సహాయ సహకారాలు అంధిచి ముందుండాలని పిలుపునిచ్చారు. కరపత్రం ఆవిష్కరణలో పాల్గొన్న వారు నాగభూషణం రాష్ట్ర కన్వీనర్ టిపిఎఫ్ . సంజీవ్ రావు రాష్ట్ర కో కన్వీనర్ టిపిఎఫ్ .అంబటి అంబన్న, రాష్ట్ర కో కన్వీనర్, టిపిఎఫ్ ప్రవీణ్ కుమార్, వరంగల్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టిపిఎఫ్ పాకాల వెంకన్న ,అధ్యక్షులు జనగామ జిల్లా కడమంచి యాకన్నా.జిల్లా ప్రధాన కార్యదర్శి జనగాం. చార్వాక, రాష్ట్ర అధ్యక్షులు,ఎస్ఎస్ఎఫ్ సుద్దాల నాగరాజు, రాష్ట్రా ప్రధాన కార్యదర్శి టీఏకెఏస్ సోమన్న, జిల్లా ఉపాధ్యక్షులు టిపిఎఫ్ ,కొండబోయిన రవి, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు,టిపిఎఫ్ మరియు భువన్, కవిత, బాబు, ప్రభాకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ డీఎస్పీ గా ఉద్యోగం సాధించిన లక్ష్మి వర ప్రసాద్ ను ఘనంగా సన్మానించి బైక్ ర్యాలీ చేసిన మేకలతండ గ్రామస్తులు




కారేపల్లి,15 జూన్ (ప్రజా పత్రిక): 13 వ తారీకు ప్రకటించిన ఫలితాలలో కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లో డీఎస్పీ గా ఉద్యోగం పొందిన లక్ష్మి వర ప్రసాద్ ను,తల్లి తండ్రులను ,యువ నాయకుడు గుగులోత్.సంతోష్ నాయక్ ఆద్వర్యంలో సన్మాన సభ , బైక్ ర్యాలీ నిర్వహించారు... ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ...ప్రసాద్ సాధించిన విజయం యువతకు మార్గనిర్దేశం ఔతుంది అని,తల్లి తండ్రుల కలలను నెరవేర్చి ఫాదర్స్ డే గిఫ్ట్ గా అందించావ్ అని అన్నారు,కఠోర శ్రమ ,పట్టుదల ఉంటే తప్ప ఇటువంటి విజయాలు సాధ్యం కావని,చదువు,క్రమశిక్షణ ఒక్కటే గెలుపుకి మార్గం అని,ఈ లక్షణాలు ఉండబట్టే లక్ష్మి వరప్రసాద్ ఇంత గొప్ప విజయం సాధించి అందరికీ ఆదర్శం గా నిలిచారు అని కొనియాడారు,విజయం వెనక ఉన్న తల్లింద్రులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామ్మూర్తి నాయక్ దంపతుల ప్రోత్సాహం ,ముందు చూపు ,చదువు మీద వారికున్న ప్రేమ ,లక్ష్మి ప్రసాద్ విజయానికి దారులు వేసాయని,ఈ సందర్భంగా వారిని గజమాలతో సత్కరించారు.

## ధోతి ఫంక్షన్ మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, శుభాకాంక్షలు తెలిపినారు



వరంగల్,15 జూన్ (ప్రజా పత్రిక): హనుమకొండలోని డాక్టర్ శ్యాం పద్మ గార్ల కుమారుడి ఫంక్షన్ లో అడిషనల్ ఎస్పీ అంగోత్ రమ నరేష్ నాయక్. బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీ ఎన్ నాయక్. మాజీ జెడ్పిటిసి సత్యమ్మ బిక్షపతి నాయక్. బిల్డర్ లాకావత్ రవీందర్ నాయక్. ప్రధానోపాధ్యాయులు భూక్య సోమ్లా నాయక్. బిజెపి ములుగు ఇన్చార్జి రాజు నాయక్. భూక్యా శ్రావణ్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

